

# కాకాలూ– కాకరకాయలూ!

**బెహరా వెంకట సుబ్బారావు**

ఆఫీసరుగారు హైదరాబాదులో ఆరు రోజులు క్యాంపువేసి ఏడో రోజున తిరిగి వచ్చారు. ఆఫీసరుగారు తన ఛాంబర్‌లోనికి వెళ్ళిన మరు నిమిషంలోనే ఆ ఆఫీసు మానేజరు రామనాథంగారుకూడా ఛాంబర్‌లోకి వెళ్ళారు. ఆఫీసరుగారితో ఇష్టాగోష్ఠి జరిపి అరగంట తర్వాత తిరిగి హాలులోకి ప్రవేశించారు. తిన్నగా పోయి తన కుర్చీలో ఆసీనులయ్యారు. గుమాస్తాలందరూ ఆ మానేజరు గార్ని చుట్టుముట్టారు విశేషాలు చెబుతారని. ఆయన ముఖంలో చిరునవ్వులు తొణికిసలాడుతూంటే అంతా ఆత్రతగా చూశారు.

"ఏమిటి సార్ విశేషాలు?" అడిగాడు ఎస్టాబ్లిష్‌మెంటు క్లార్కు వెంకటాచలం.


"ఎల్లుండి ఆఫీసరుగారి అబ్బాయిగార్కి ఉపనయనం!" చెప్పారు మానేజరుగారు.

ఆఫీసు విషయాలు చెబుతా రనుకొన్న ఆ ఆఫీస్ స్టాఫ్ ఆ వార్త విని ఆశ్చర్యపోయారు.

"అబ్బాయిగార్కి ఉపనయన ముహూర్తం పెట్టించడానికా సార్ హైదరాబాద్ వెళ్ళారు?" వేళాకోళంగా అడిగాడు డిస్పాచర్ దివాకరం.

"అబ్బ! ఆఫీసు పనిమీదే వెళ్ళారయ్యా! అక్క


సపట్
లోషన్
తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన
మరియు పేరుగాంచిన మందు.
SAPAT & CO., BOMBAY 2.
ఏజంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్,
అల్బ్రీపేట, విజయవాడ—520010.


లైట్ రూఫ్
ఆస్బెస్టాస్ రేకులు
కోళ్ళఫారముల కొరకు ప్రత్యేకత
మన్నికలో పేరెన్నిక గన్నవి
విదేశ సాంకేతిక సహకారముతో తయారగుచున్నవి.
విదేశములకుగూడ ఎగుమతి చేయబడుచున్నవి.

ఉత్పత్తిదారులు :
లైట్ రూఫింగ్స్ లిమిటెడ్,
226 - లాయడ్స్ రోడ్,
మద్రాసు-600 086.
ఫోన్ నెం: 810725 6 7

హోల్ డిస్ట్రిబ్యూటర్లు :
(ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,
ఒరిస్సా రాష్ట్రములకు)
బాలాజి & కంపెనీ
పెద్దిభొట్లవారి వీధి,
గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్ నెం: 74979 & 72484

వారికి తెలిసిన పెద్ద సిద్ధాంతిగా రున్నార్ట! ఆయన ముహూర్తం పెట్టారట!"

కొద్దిగా విసుక్కొంటూ జవాబిచ్చారు మానేజరు గారు.

"అయితే మనం కట్నం కానుక లిచ్చుకోవా లంటారా?"

వేళాకోళం మానలేదు దివాకరం.

మానేజరు గారి మొహంలో మార్పు గమనించాడు దివాకరం. పైగా అంతా తనవైపే చికాగ్గా చూస్తూ ఉంటే తన ధోరణిని మార్చుకోవా లనుకొన్నాడు.

"అది కాదు సార్! మనలో మనం కదా అని అడుగుతున్నా! వాళ్ళబ్బాయికి మెడిసిన్ పూర్తయితేనే గానీ పెళ్ళిచేయనని ఆ మధ్యనే కదా సార్ అన్నారు. అత నింకా రెండు సంవత్సరం చదువుతున్నాడు ..." నాన్చుతూ ఆగిపోయాడు దివాకరం, మానేజర్‌గారి మూడ్‌ని గమనించి.

"మిస్టర్ దివాకర్! యు ఆర్ టాకింగ్ టూ మచ్!" కోప్పడ్డారు మానేజరుగారు.

దివాకరం వాలకం చూస్తే ఘర్షణపడేలా ఉందని గమనించాడు బి టూ క్లార్కు. కలుగజేసుకొని వారిని శాంతింప జేయా లనుకున్నాడు.

"అతనితో ఏమిటి సార్! అత నెప్పుడూ అంతే ఓయ్ దివాకర్! పోయి నీ పని చూసుకో! మూడు ట్రేలు మొన్న శనివారం సాయంత్రం నుంచీ మూలుగుతున్నాయ్. వాటికి వెలుగును ప్రసాదించు. ఫెయిర్ కాపీల మీద డేట్లు కూడా వేసేశాం!"

దివాకరం వెన్ను మీద నెమ్మదిగా తట్టాడు. మారుమాటాడకుండా అక్కడ నుండి విష్క్రమించాడు దివాకరం.

వాతావరణం చల్లబడింది.

"అయితే ఎల్లుండి మనం అంతా ఏం చేస్తే బాగుంటుందో పెద్దవారు మీరే సెలవీయండి సార్!" అడిగాడు యూ. డీ. ఎకౌంటెంట్ అవధాని.

మానేజరు గారికి ఏదో జ్ఞాపకం వచ్చినట్లు జేబులోంచి ఒక కాగితాన్ని తీసి టేబులు మీద ఉంచారు.

"ఎల్లుండి మాటకేంగాని, టైమ్‌లేదు—ముందీ శుభలేఖ అచ్చు వేయించాలి—మధ్యాహ్నానికల్లా కావాలన్నారు ఆఫీసరుగారు" అని అంటరి వైపు చూశారు.

"మా మామగారికి ప్రెస్ ఉంది సార్! మరో గంటలో అచ్చువేయించి తెప్పించే పూచీ నాది! అంటూ ఆ కాగితాన్ని అందుకొన్నాడు పీ ఫోర్ క్లార్కు సింగరాజు.

"చెప్పండి సార్! ఏం చేద్దాం?"

మరలా అడిగాడు అవధాని.

"అదే ఆలోచిస్తున్నా నయ్యా! ఇండివిడ్యువల్‌గా అందరూ ఏదీ ఇస్తే ఏం బాగుంటుంది? ఆఫీసరు గారి క్రింద మూడేళ్ళుగా పని చేస్తున్నాం!" తన ఒపీనియన్ ఎక్స్‌ప్రెస్ చేశారు మేనేజరుగారు.

"అయితే ఏం చేద్దాం సార్?"

తొందరపడ్డాడు స్టాఫ్ క్లార్కు శంకర్రావ్.

"మనం ఆఫీసులో ముప్ఫై మంది ఉన్నాం. తలో పదీ వేసుకుంటే ఏదైనా వస్తువు వస్తుంది"

అని ఆగి అందరి మొహాల్లోకి చూశాడు మానేజరు గారు.

ఎవరూ హుషారుగా ఉన్నట్లు తోచలేదు. కొందరు బిక్క మొహం వేశారు కూడా.

"పది రూపాయలు ఎక్కువంటారా?" అడిగారు.

"ఎక్కువని కాదు సార్—నెలాఖరు రోజులు—సైకిలు పంచరు పడితే డబ్బు లేక నడిచివచ్చా."

బావురుమన్నాడు ఎస్టాబ్లిష్మెంట్ వెంకట్రావ్.

"అవును సార్" అన్నా రంతా ఏక కంఠంతో.

"డబ్బు మొత్తం నేను సర్దుతా సార్. అయితే ఫస్టు తారీఖున మాత్రం వాడను ఇవ్వాలి." వాగ్దానం చేశాడు మూడు నెలల క్రితం రిక్వెస్టు మీద స్వంత వూరికి బదిలీ చేయించుకున్న ముకుందరావు.

అందరి నేత్రాలు విప్పారాయ్.

"అలాగే" అన్నా రంతా.

* * *

"ఏమండీ, నా కో మంచి ఆలోచన వచ్చింది."

"నీకొచ్చేవన్నీ మంచి ఆలోచనలే. చెప్పు."

వేళాకోళంగా అర్ధాంగివైపు చూస్తూ అడిగారు ఆ ఆఫీసు మానేజరు రామనాథంగారు.

"మీ వేళాకోళం కట్టిపెట్టి నే చెప్పేది జాగ్రత్తగా వినండి."

"వూఁ చెప్పు—వింటున్నా."

"వినడమే కాదు. నే చెప్పినట్టు చేయాలి."

"ఇదిగో సరస్వతీ! పెద్ద పెద్ద ఆఫీసర్లూ, మినిస్టర్లూ ఏమంటారో తెలుసా? ఈ పని ఇలా చేస్తే బావుంటుందేమో అని సూచిస్తారు. అంటే ఆయన చెప్పినట్టు చేయాలి అని అర్థం. అవకాశం ఉంటే ఆ ఉద్యోగం మావాడికీయండి అంటే చచ్చినట్టు వాడెంత బడుద్ధాయి అయినా ఆ ఉద్యోగం వాడికి ఇచ్చి తీరాలి అని తాత్పర్యం. అంతేకాని ఆలోచించాను సార్—నా ఆలోచనే బావున్నట్లుగా తోస్తోంది అని గానీ, మీ కాండిడేట్‌కి క్వాలిఫికేషన్ లేద, అతనికి అపాయింట్‌మెంట్ ఇస్తే ఆ తర్వాత ఇబ్బందులు వస్తాయ్ సార్ అనిగాని అన్నామా. . ."

"ఆ అంటే ఏం చేస్తాడు? తల తీసి మొలే స్తాడా?" మధ్యలోనే అందుకుంది సరస్వతి.

"తల తీయడు—అప్పటికి తనే తల వంచుకుని మౌనం వహిస్తాడు. ఆ తర్వాత చూపిస్తాడు తన ప్రతాపం."

"అయితేనే నలాటి దానినని మీ అభిప్రాయం?" కోపించిం దామె.

ఆఫీసులో ముప్పై మందిని మిలిటరీ డిసిప్లిన్‌లో నడిపించే రామనాథంగారు మెత్తబడ్డారు.

"అబ్బే! అదేం కాదు. చెప్పు, నీ ఆలోచనే నా ఆలోచన."

"ఇది మనకి దొరికిన బంగారంలాంటి అవకాశం."

"గోల్డెన్ అపర్చ్యూనిటీ."

"ఆఁ అదే! మీ మేనల్లునికి ఆఫీసులో ఉద్యోగం వేయించమని ఆఫీసరుగారితో చెప్పమని ఆ మధ్య చెప్పా—గుర్తుందా?"

"గుర్తుండడం ఏమిటి? ఆ రోజే ఆయనతో మనవి చేసుకొన్నా. అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా చూస్తానన్నారు!"

"చూస్తానన్నారా? చేస్తానన్నారా?" తర్కించింది.

"అవున్నూ! అవును సుమీ! ఆ మాటల్లో ఉన్న మెలికను అంతగా పట్టించుకోలేదు! చూస్తాననే అన్నారు!"

నీరుగారి పోయారు రామనాథంగారు.

"మీ ఆఫీసరు లంచం పుచ్చుకుంటారా?"

"లంచమా? నిప్పులాంటి మనిషి!"

"అవును గదా! మరి మన పని అయేదెలా? మన మేనల్లుడికి ఉద్యోగం ఎలా వస్తుంది? మన అమ్మాయికి పెళ్ళి ఎలా అవుతుంది!"

తెల్లమొహం వేశాడు రామనాథంగారు.

"అంటకనే నే చెప్పినట్టు చేయండి! ఈ రోజుల్లో రెండు వందల రూపాయల నౌకరీకే మూడువేలు లంచం కడుతున్నారు. అందుచేత మీ ఆఫీసరుగారబ్బాయికి ఏదైనా అరుదైన, ఖరీదైన వస్తువుని ఘనంగా చదివించి వారి అభిమానాన్ని సంపాదించాలి. మనం లంచం అనుకున్నా, ఆయన కానుకగా స్వీకరిస్తారు."

భార్యామణి తెలివికి మరోసారి ఆశ్చర్య పోయా రాయన.

"ఒక అర తులం ఉంగరం చేయించి అబ్బాయికి భిక్షలో వేయండి."

"భిక్షా?" అనేసి నవ్వేశారు.

"ఏం? అబ్బాయికి ఉపనయనమా పెళ్ళా చేస్తూంట?"

"ఉపనయనమే. దగ్గర పాతికేళ్ళు. డాక్టరీ చదువుతున్నాడు. యువకుడు. పాత సంప్రదాయం పాటిస్తూ భిక్షకి వస్తా డంటావా?" అనుమానం వ్యక్తం చేశారు.

"పాతికేళ్ళా?" విస్తుపోయిన సరస్వతి అడిగింది భర్తను. . . "పెళ్ళి సంబంధం కుదిరిందా?"

"సంబంధమూ లేదు చట్టు బండలూ లేదు."

"మరయితే ఇప్పుడు ఉపనయనం చేయాల్సిన అవసరం ఏమిటండీ?" అనుమానంగా అడిగింది.

పెళ్ళాం తీసిన పాయింటుకు అవును సుమీ అనుకున్నారు రామనాథంగారు. అంతవరకూ ఆయనకు ఆ శంక కలగనే లేదు.

"ఎలా చేసుకుంటే మనకేం? వటువు—అదే ఆ యువకుడు మీ లాంటి పెద్దల దగ్గరికి భిక్ష కోసం తప్పకుండా వస్తాడు" అంది దృఢంగా.

"వస్తే పరవాలేదు. రాకపోతే?"

"రాకపోతే మీరే అతని దగ్గరికి వెళ్ళి చేయి పట్టుకుని వేలికి ఉంగరాన్ని తొడగండి. మీ ఆఫీసరు గారు చూస్తూండగానే తొడగండేం?"

భర్తను హెచ్చరించింది.

భర్త మౌనంగా ఉండటం చూసి మరలా అడిగింది చికాకుగా.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?"

"అహఁ. ఏం లేదు. మా ఆఫీసులో మేమంతా కలిసి ఒక పని చేయాలనుకున్నాం" అన్నారు నాన్చుతూ.

"ఏమిటో?" అడిగింది అసహనంగా.

"అదే—మరేం లేదు" అని ఆగి. కొంచెం నీళ్ళు నమిలి చెప్పసాగారు.

"అంటనమూ తలో పది రూపాయలూ వేసుకుని ఏదో ఒక వస్తువు కొని చదివించాలనుకున్నాం.


# శ్రీ వరసిద్ధి వినాయక సత్ సంఘం (Regd.)

## మద్రాసు

## ఆంధ్ర ప్రజలకు, యాత్రీకులకు ఒక విన్నపము

మహాశయులారా! మా సత్ సంఘము, ప్రజల యొక్క ఆదరణలతో, మద్రాసు బెసెంటు నగర మందు నూతనముగా నిర్మించబడినది శ్రీ వరసిద్ధి వినాయక ఆలయము. దీనికి ఏప్రిల్ నెల 12వ తేదీ ఉదయం సుమారు 8 గంటలకు యావత్ భారతదేశము నుండి మహా పండితులచే కుంభాభిషేకము జరుపబడినది. 13—4—79 నుండి 48 రోజులు మండలాభిషేకము ప్రతిదినము జరుగుచున్నది.

ఈ ఆలయమందు శ్రీ వరసిద్ధి వినాయకునితో పాటు వల్లభ గణపతియును, ఆంజనేయస్వామియును, సుబ్రహ్మణ్యస్వామి, గజకేశ్వరి అమ్మ, సత్యన్నారాయణస్వామి, దక్షిణామూర్తి, నవగ్రహములు, మరియూ వినాయకుని వదువారు అవతారముల విగ్రహములూ ఇందు అమర్చబడినవి.

ఈ దేవాలయము సముద్రమునకు సమీపములో 6½ గ్రౌండ్ల జాగాలో కట్టబడినది. దీనిలో కళ్యాణమండపము కూడా నిర్మింపబడినది. మరియొక విశేషము ఏమనగా ఒక ఎత్తైన తీర్థ టాంకుపైన పెద్ద నంది విగ్రహము, రెండు ప్రక్కలా అందికి దిగువ సప్త కన్నికలును కూడా అమర్చబడినవి. ఒక ప్రవచన మందిరముకూడా అతి పెద్దది, దీనిలో కలదు.

కావున నేను మీ అందరిని కోరునది ఏమనగా, మీరు యాత్రా స్పెషల్ బస్సులమీద వచ్చినను, లేక విడిగా వచ్చినను, మీరు ఈ స్వామిని దర్శించి, ప్రత్యేక పూజలు చేయించుకొని, భగవంతుని కటాక్షముపొంది సర్వదా దినదిన అభివృద్ధి చెందగలరని కోరుచున్నాను.

ఇట్లు

**తిరుమలశెట్టి బలరామమూర్తి**

ప్రెసిడెంటు

శ్రీ వరసిద్ధి వినాయక సత్ సంఘం,

బెసెంటు నగరు,

మద్రాసు-600 090.

## ఈనాడు ఎక్కువ మంది పాఠకులు మా నవలలు చదువుతున్నారు ఎందుకు?

1. వెరైటీ గల క్వాలిటీ నవలలని, 2. మనో వికాసానికి, 3. కాలక్షేపానికి, 4. విజ్ఞానానికి!

## మరి మీరూ చదవం !!

### యద్దనపూడి సులోచనారాణివి

| | |
|---|---|
| స్నేహమయి | 10—00 |
| రాధాకృష్ణ | 13—00 |
| సంసార రథం | 9—00 |
| పర్ణ | 10—00 |
| ప్రేమ ఖైదీలు | 12—00 |
| కీర్తి కిరీటాలు | 15—00 |

( సాహిత్య అకాడమీ బహుమతి పొందిన నవల )

### గోవిందరాజు సీతాదేవి

| | |
|---|---|
| సన్మానం | 6—00 |
| తాతయ్య గరల్ ఫ్రెండ్ | 6—00 |

### కాకాని కమల

| | |
|---|---|
| ఇలా ఎందుకు జరిగింది? | 7—00 |
| మంచు తెరలు | 6—00 |
| అందని పూలు | 6—00 |
| ఓ అబల కథ | 6—00 |

### కప్పగంతుల మల్లికార్జున రావు

| | |
|---|---|
| సామెతలు | 6—00 |

### గుల్షన్ నందా

| | |
|---|---|
| తెగిన గాలిపటం | 10—00 |

### శ్రీధర

| | |
|---|---|
| రూపం — శాపం | 7—50 |

( చక్రపాణి అవార్డు పొందిన నవల )

### మాలతీ చందూర్

| | |
|---|---|
| వంటలు — పిండివంటలు | 16—00 |
| అందాలు అలంకారాలు | 6—00 |
| మహిళలకు ఆరోగ్యం | 5—00 |

### వి. లక్ష్మీ ప్రసన్నం

| | |
|---|---|
| పలావ్ కుర్మా వంటకాలు | 7—00 |

### ం జయలక్ష్మి

| | |
|---|---|
| వంటలు—వారలు | 6—00 |

### కావిలిపాటి విజయలక్ష్మివి

| | |
|---|---|
| మాస్టారుగారి ఆమ్మాయిలు | 10—00 |
| జీవనరాగంలో మధుర శృతులు | 10—00 |
| అలివేణి | 8—00 |
| చలిమంటి | 9—00 |
| తృప్తి | 7—00 |
| గెలుపు | 6—00 |
| రాము | 6—50 |
| రాసలరి | 6—50 |
| సంఘర్షణ | 5—00 |
| తెరల మాటున | 6—00 |

### తుర్లపాటి రాజేశ్వరి

| | |
|---|---|
| దీపం వెలిగింది | 6—00 |
| శశికళ | 6—00 |
| వంశీరవం | 7—00 |

### ఎ. శ్యామలారాణి

| | |
|---|---|
| గాలివాన | 7—00 |

### ఐ. వి. ఎస్. అచ్యుతవల్లి

| | |
|---|---|
| పూలూ ముళ్ళు | 7—50 |
| నిత కలలు | 7—00 |
| కానుక | 9—00 |
| కోరిక | 7—50 |

### ఇచ్ఛాపురపు రామచంద్రం

| | |
|---|---|
| జీవనరాగం | 7—50 |

### ఆర్. సంధ్యాదేవి

| | |
|---|---|
| హిమబిందు | 9—00 |

### యామినీ సరస్వతి

| | |
|---|---|
| మధ్యతరగతి మనిషి | 8—00 |

### ఎస్. రాజేశ్వరి

| | |
|---|---|
| అందని ఆనందం | 7—50 |

### వింజమూరి లక్ష్మి

| | |
|---|---|
| కళ్యాణ ఘడియ | 7—50 |

అన్ని పుస్తకాల షాపులలోనూ దొరుకుతవి. లేదా,

## క్వాలిటీ పబ్లిషర్సు.

రామమందిరం వీధి, విజయవాడ-2.

DIMPLE/KP|178


దానికి కూడా కొంతమంది ముందుకు రాలేదనుకో. నెలాఖరు రోజులు మరి. అందుకని వాళ్ళల్లో ఒకడు పెట్టుబడి పెడతానన్నాడు, జీతాల నాడు తిరిగి ఇచ్చేసే కండిషన్ మీద." భార్య వంక కుతూహలంగా గమనించిన ఆయన నెమ్మదిగా ముగించారు.

"ఈ సూచన మీరే చేసినట్లు కనబడుతూంది. అవునా?" భర్తను నిలదీసిందామె.

తుళ్ళి పడ్డారు రామనాథంగారు. మౌనం వహించారు.

"అంతా కలిస్తే మాత్రం ఏమంత వసూలవుతుందని? మహా అయితే వంద రెండొందలు రావచ్చు. ఏ వస్తువు వస్తుంది? అయినా ఎవరికి పేరు వస్తుంది? ఇలా సమష్టిగా ఇచ్చిన కానుక లెక్కలోకి రాదు. ఆఫీసు స్టాఫ్ ఇచ్చినట్లవుతుంది. ఎవరెవరు ఏయే కానుకలు వ్యక్తిగతంగా సమర్పించుకున్నారని ఆ తరవాత ఆయన లిస్టు పరిశీలిస్తే? ఆయన వల్ల మనకి పెద్ద ఉపకారం జరగాలి. వేరే ఆలోచన పెట్టుకోక నేను చెప్పినట్టు చేయండి. ఇంకొకరి గొడవ మన కెందుకు? అంతకీ కావలిస్తే ఆఫీసు స్టాఫ్‌తో మరో పది రూపాయలు అవుతాయ్. ఏమంటారు?"

రామనాథంగారు ఏమీ అనలేకపోయారు.

* * *

ఆ రోజు సాయంత్రం భర్త హుషారుగా ఇంటికి తిరిగి వస్తుంటే ఆశ్చర్యపోయింది అనూరాధ.

"ఏమిటో దొరగారు చాలా హుషారుగా ఉన్నారీ వేళ." భర్తను పలకరించింది.

"ఎల్లుండి మా బాస్‌గారి అబ్బాయికి త్రెడ్ మారేజి" అంటూ భార్య బుగ్గ మీద చిటికె వేశాడు స్టోరు ఇన్‌ఛార్జి సోమరాజు.

"మీ ఆఫీసరు గారబ్బాయికి పెళ్ళయితే మీకేం ఒరిగిందండీ!" ఆశ్చర్యపోతూ తన బుగ్గ మీద భర్త వేలును తొలగించి తను వేలేసుకుంది.

"అయినా ఎప్పుడూ అనుకోలేదు. సంబంధం ఎప్పుడు కుదిరిందండీ? ఆ అబ్బాయి ఇంకా చదువే పూర్తి కాలేదనుకుంటాను" అంది.

"పెళ్ళికాదే పెళ్ళాం—త్రెడ్ మారేజ్ అంటే ఉపనయనం. ఒడుగు! భుజం మీద జంధ్యం వేస్తారు. అంటే పెండోతాడు వేస్తారు—బ్రాహ్మళ్ళు కదూ!" విడమరిచి చెప్పాడు.

"ఓహో! అర్థమవుతుంది. ఆ మధ్య మా పూర్ణకళ గారి అబ్బాయికి అయింది. ఒడుగు—పెళ్ళిలా హడావిడి చేశారండి. నేను కళ్ళారా చూశాను."

"ఆ. ఇదే. ఎల్లుండి ఈ దొరగారు ఆ సంబరం వీక్షించుటకై ఏగెదము. కానుకలు సమర్పించుకొని వారి అనుగ్రహము పడసి తిరిగెదము."

చెప్పాడు నాటక ఫక్కీలో.

"కానుకలా? ఏమివ్వాలనుకుంటున్నారు? మీ మేనేజరుగార్ని అడిగి మరీ ఇయ్యండి. పెద్దాయన. ఆయనకు తెలుస్తుంది ఏమిటిస్తే బావుంటుందో."

"ఓహో! ఆయనో పిచ్చివాడు. అసలు మా ఆఫీసే ఒక మెంటల్ హాస్పిటల్. కాకపోతే ఏమిటి? తలో పదీ వేసుకొని ఏదో ఒకటి కొని సమష్టిగా సమర్పించుకోవాలనే తలంపులో ఉన్నారు! కానీ నా మదిలో తోచిన వ్యూహం వారికి తెలియనీయ లేదు. సమష్టి విషయం ఎవరికీ తెలియకుండా బహు విలువైన

అలాంటివే బహుమతిని ఈయా లనుకుంటున్నాం. ఇస్తాం, ఇచ్చి తీరుతాం." హీరో పోజు పెట్టాడు పాపరాజు.

"మీ కేమైనా మతి పోయిందా?"

ఆశ్చర్యంగాను కోపంగాను భర్తను నిలదీసింది.

"మతి ఉన్న వాణ్ణి కనుకనే వారి మన్ననలను పొందడానికి ఆరాటపడుతున్నా. సన్నాసవకుండా కాపాడిన ఆ మహాత్మునికి కృతజ్ఞత చూపడాని కిదే అనువైన సమయం. ఆయన డబ్బు తీసుకోడా."

భర్త ధోరణి ఆమెకు నచ్చలేదు.

"ఏమిటండీ మీ మాటలు! ఆఫీసు ఫ్యాన్సు సరిగా లెక్కచూసుకోకుండా ఛార్జి తీసుకున్నారు. నా మెడలో కాజేసి మీ మీదికి తోశాడు! ఆ పోయిన ఫ్యాన్సు తాలూకు విలువ మీ జీతంలో ఎలాగూ కట్ చేస్తున్నారుకదా! మిమ్మల్ని ఎలా కాపాడినట్టవు తుంది? మీరు నిర్దోషులని తెలిసి కూడా ఆయన మిమ్మల్ని రక్షించగలిగారా?" ఆవేశపడింది అనూరాధ.

"నీకు నా రూల్సు అవీ తెలియవు అనూ!" సమాధానపరచబోయాడు.

"రూల్సూ కాదు రుబ్బురోలూ కాదు! అవి తెలియడం దేనికండీ? ఆ సొమ్ము అదృశ్యం కావ డానికీ మీకూ సంబంధంలేదు! మీరు ఛార్జి తీసు కున్నప్పుడే అవి లేవు కదా! ఆ సంగతి అందరికీ తెల్సు! మీ ఆఫీసరుకూ తెలుసు! అయినా డబ్బును నెల నెలా మీ జీతంలో మినహాయించుకొంటున్నారు. ఇది అన్యాయం కదా?" ఉద్రేకంగా అడిగింది.

"అనూ, నే చెప్పేది నిదానంగా, ఆవేశపడకుండా వింటావా?"

అనునయంగా, మెల్లిగా అన్నాడు.

"చెప్పండి" అంది తగ్గుస్వరంలో.

చెప్పడం మొదలుపెట్టాడు పాపరాజు.

"మాకు కొండంత రూల్సు అవీ, ఇవీ, అనవీ బోల్డు రూల్సు ఉన్నాయి. ప్రభుత్వపు ఆస్తి ని కాజేసి, లేక అపోహనుకొని, ఆ డబ్బును నా జీతంలో కోసుకోండి నెలసరి వాయిదాల మీద అని అంటే ప్రభుత్వం ఒప్పుకోదు. ఆ ఫ్యాన్సు నా ఆధీనంలో ఉండగానే పోయినట్టు లెక్క. నే చేసిన పొర పాటుకి అనుభవించాల్సి వచ్చింది. మా ఆఫీసరుగారు చాలా మంచి వారు కాబట్టి ఏ యాక్షనూ తీసుకో కుండా వాటి కిమ్మత్తును జీతంలో నెలనెలా రికవరీ చేయమని ఆర్డర్సు వేశారు. మా రూల్సు చదితే నీకు అర్ధంగావు మరి."

మెత్తబడింది అనూ.

"అందుకని లంచం ఇస్తా నంటారు." అంది.

"తప్పు, అనూ. లంచం కాదు; లాంఛనం! కానుక."

"ఏమండీ!" మరలా అనుమానం వచ్చిం దామెకు.

"మరి మీ రూల్సులో కింది ఉద్యోగస్తుల నుండి కట్నాలూ కానుకలూ పై ఆఫీసర్లు తీసుకోకూడదు అని కూడా పెడితే బావుణ్ణండి!"

భార్య తెలివి తేటలకి ఆశ్చర్యపోయాడు పాపరాజు.

"ఆ ఆ! ఆ విషయమూ ఉంది ఆ రూల్సులో. కానీ ఎలా? అన్నీ రూల్సు ప్రకారమే జరిగేవు చచ్చేవమ్మా! ఆఫీసులో ఇస్తే లంచం! కానీ వివాహాది శుభ కార్యాల్లో చదివింపులు ఆ రూల్సులో కొంత వరకూ మినహాయించబడ్డాయి. అయినా ఆ విష యాలు మన కనవసరం!"

విడమర్చి చెప్పలేక విసుక్కున్నాడు.

"అయితే ఏం చేద్దామనుకుంటున్నారు?"

"ఓ టేప్‌రికార్డర్ కొని ఇద్దామనుకుంటున్నా! అందరికీ సర్‌ప్రైజుగా ఉండాలి! అందుకనే నేనీ విషయం ఎవరికీ చెప్పలేదు! నీవు కూడా ఎవరితోనూ అనకు సుమీ!" కాషన్ ఇచ్చాడు.

"బాగానే ఉంది ఆ డబ్బుకి ఇది వడ్డీలా ఉంది!" విసుక్కుని మూతి మూడు వంకరలు తిప్పింది.

"వడ్డీ కాదే వయారి భామా! వచ్చే నెల్లో ట్రాన్స్‌ఫర్లు ఉన్నాయ్! మీవాళ్ళ వూరికి బదిలీ కావాలని అడగాలనుకొంటున్నా! ఇంతకన్నా మంచి అవకాశం దొరకదు!"

"అదన్న మాట మీ ఎత్తు!"

ఆశ్చర్యపోయింది అనూరాధ.

"ఎల్లుండి మా ఆఫీసరుగారి పెద్దబ్బాయికి ఒడుగు!" ఆ రాత్రి భోజనం వడ్డిస్తున్న భార్యతో అన్నాడు యూడీ అకౌంటెంట్ అవధాని.

"అయితే ఏమిద్దామనుకుంటున్నారు?" అడిగింది భార్య.

"ఆఫీసులో అందరమూ తలో పది వేసుకుంటు న్నాం! ఏదో ఒక వస్తువు కొని చదివిస్తాం!"

"ఇంతేనా?" తేలిగ్గా అడిగింది.

"అంటే?" భార్య మొహంలోకి చూస్తూ అడిగాడు అవధాని విస్తుపోతూ.

"ఒట్టి పది రూపాయలా?" ఈసడించింది.

"ఆ పది రూపాయలూ ఎవరి దగ్గరా లేవు! ఒకడు పెట్టుబడి పెడతానన్నాడు!"

"ముండా ముష్టి పది రూపాయలా?"

మరలా అంది.

తలెత్తి ఆశ్చర్యంగా చూశాడు అవధాని.

"అవునండీ! మీకు ఏజన్సీకి ట్రాన్స్‌ఫర్ అయితే ఆర్డర్సు కాన్సిల్ చేయించారా? ఆ తర్వాత మొన్న హైదరాబాదు చేస్తూ ఆర్డర్సు వస్తే రిలీజు చేయకుండా అడ్డుపుల్ల వేసి ఆపు చేయిం చారా? ఇదేనా ఆయనకు మీరు చూపే కృత జ్ఞత?"

"కృతజ్ఞతా? ఎందుకు? మనం ఈ వూళ్ళో ఉండి బావుకున్నదేమిటి? వచ్చేపోయే స్నేహితుల తోనూ, చుట్టాలతోనూ ఇల్లు గుల్లవుతోంది! ఆయన నా మీద అభిమానంకొద్దీ కాన్సిల్ చేయించ టం లేదు! ఎకౌంటెంట్ వెంకట్రావ్ ప్రమోషన్ మీద పోయాక సరైనవాడు దొరకలేదు నేను తప్ప. అప్పారావున్నాడంటే సరిగా పని చేయడు. అందుకే నన్ను కదలనీయకుండా ఉన్నాడు! ఈ వూబిలో నుంచి బయట పడనీయటం లేదు! హైదరాబాదు పోతే మనం బాగుపడి ఉండేవాళ్ళం! దూరంగా ఉంటే ఈ రాబంధుల బాధ తప్పుతుంది. ఉద్యోగాన్వేషణ లకి, ఇంటర్వ్యూలకి, హాస్పిటల్స్‌కి వచ్చి పోయే చుట్టాలతో చచ్చిపోతున్నాం! ఈ యముడికి ఈ వూరు నుంచి ట్రాన్స్‌ఫర్ అయితే గానీ మనకి మోక్షం రాదు!" విసుక్కున్నాడు అవధాని.


A hair darkener with a difference

Loma REGD.

darkens your hair with loving care

Loma, as it darkens your hair, cares for it, too! Not just a hair dye but an excellent hair dressing to keep your hair well-groomed with an exquisite fragrance, you'll always love. Unlike hair dyes, it's not just a colour 'coverup'. That's why, when the hair grows, LOMA does not allow grey hair to show at the roots



Loma REGD.

the World's most trusted Hair Oil-Cum-Hair Darkner

Sole Distributors & Exporters:
M.M. KHAMBHATWALA,
Ahmedabad-1. (India)

స్టాకిస్టు :
కె. ఆర్ముగ మొదలియార్ అండ్ కం.,
బందరు వీధి, మద్రాసు-1.

## కావలెను

తీరిక సమయంలో శక్తి సూటింగులు, షర్టింగులు మరియు చీరెల అమ్మకమును పెంపొందింప జేసి జీతం లేక కమిషను మీద నెలకు రు. 700/- లు గడించు కొనుటకు ఏజంట్లు కావలెను. ఉచిత లిటరేచరుకు, శాంపిళ్ళకు వ్రాయండి.

**SHAKTI TEXTILES AGENCIES (AP)**
Post Box No. 1138
Delhi-110006.

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించినట్లే
నయమవుతుంది



హ్యూలెట్స్ మిక్చర్

ఏం బేబీ/బాబు కావాలా!



ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా ఎలహో ంచే సంతానవతులయిరి. ఋతు రోగ సత్వర ములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివా రణ ప్రత్యేకాలు. ఉచిత వివరములకు:

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం**
**రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి.**
**తెనాలి - 2.**

భర్త మాటలు ఆమెకు నచ్చలేదు. సబబుగా ఉన్నట్లు తోచలేదు.

"మొదట ఏజన్సీకి ట్రాన్స్‌ఫర్ అయితే ఆ ఆర్డర్సు కాన్సిల్ చేయమని ఆయన్ను ప్రతిమాలుకున్నామా లేదా?"

"అవును. హైదరాబాదుకి ఆర్డర్సు వస్తే మన అబ్బాయిల చదువులు పాడై పోతాయని భయపడ్డామా లేదా?"

"అవుననుకో."

"మరెందుకండీ ఆయన్ను ఆడిపోసుకుంటారు?"

"అయితే ఏం చేయమని నీ ఉద్దేశం?"

విసుక్కున్నాడు.

"ఆ పది రూపాయల చందా కాదు కానీ మీ ఎకౌంటెంటు హోదాకి సరిపడా ఏదైనా వస్తువు చదివించండి. ఆయన ప్రసన్నుడౌతాడు. ఆయన ఈ పట్నం నుంచి బదిలీ అయిపోయే ముందు మనకి మా ఊరికి బదిలీ చేయమని అడుగుదాం. ఇంక ఆయన ఉండేది ఒక్క సంవత్సరమేగా."

"నీవు చెప్పేది బాగానే ఉంది కానీ, ఇప్పుడు నా చేతిలో డబ్బు లేదు" అంటూ లేచిపోయాడు.

"నే నిస్తా."

భార్య మాటలకి ఆశ్చర్య పోయాడు.

"నా దగ్గర నూటపాతిక రూపాయలున్నాయ్."

"ఎలాగ?" అనుమానంగా అడిగాడు.

"అవునండీ, అప్పుడప్పుడు మీ రిచ్చిన డబ్బు ఖర్చుచేయకుండా దాచి ఉంచాను. మీరిలా సెపరేట్‌గా బహుమతి ఈయబోతున్నట్లు ఎవరితోనూ చెప్పకండేం. ఆ తరవాత తెలిస్తే తెలుస్తుంది."

భర్తను హెచ్చరించింది.

* * *

ఇంట్లో అర్ధాంగి జాడ కనపడక పోవడంతో పెరట్లోకి ఒక్క ఉరుకు ఉరికాడు ముకుందరావు.

బావి దగ్గర మొహం కడ్గుకుంటూంది భార్య.

భార్యను సమీపిస్తూ "మంచి రోజులు వచ్చాయ్" అన్నాడు.

"పాత సినిమాయే. ఇదివరకు చూశాను" అంది మొహం తుడుచుకుంటూ.

"సినిమా కాదే సింహాచలం" అన్నాడు ఆమెను పట్టి పట్టి చూస్తూ.

"నా పేరు సింహాచలమూ, ఏడుకొండలూ కాదు" అంది మూతి మూడు వంకరలు తిప్పుతూ.

"పోనీ అన్నవరం సత్యవతీ దేవివి సరా" అన్నాడు, ఆమెను ప్రసన్నం చేసుకోవాలనే ప్రయత్నంలో.

"సరే కానీ, విషయం ఏమిటో చెబుదురూ! చాలా జోరుగా ఉన్నా రీవేళ."

"చెప్పాను కదా—మంచి రోజులు వస్తున్నాయ్ మనకి."

"ఏం? యూపీ లాటరీ టికెట్ కొన్నారా?"

కిలకిలా నవ్విందామె. ఆ తరవాత ఇంట్లోకి దారి తీసింది, భర్త మాటలను పట్టించుకోకుండా.

ఆమెను అనుసరించాడు ముకుందరావు.

"ఆ లాటరీకి రెండు రూపాయలు తగలేస్తే తగులుతుందో లేదో చెప్పలేం కానీ, ఇప్పుడు మనం పెట్టబోయే పెట్టుబడికి మాత్రం మంచి ఫలితం ఉంటుంది. అది మాత్రం ఖాయం."

"అబ్బ సంగతి చెబుదురూ."

విసుక్కుందామె.

"మా ఆఫీసరుగారికి ఎల్లుండి ఉపనయనం."

భర్త మాటలకి ఫక్కున నవ్విందామె.

తెల్ల మొహం వేశాడు అతను.

"మీ ఆఫీసరుగారి కింకా ఉపనయనమే కాలేదా? పిల్లలున్నారు కాబోలు."

నవ్వాపుకుంటూ అడిగింది.

"ఓహో అదా, వారి అబ్బాయికి." సర్దుకున్నాడు.

"అయితే మనకేం నష్టం. చదివించుకోవాలివెళ్ళైనా"

"కాదు. అక్కడే పప్పులో కాలేశావ్. లాభమే ఉంది. అలా చూస్తూ ఉండు ఎల్లుండి మనం ఆఫీసరు గారికి మాంచి ..."

"ఒడుగు ఆఫీసరు గారికా?"

"అదే—ఆఫీసరుగారబ్బాయికి మాంచి ప్రజంటేషన్ చదివించబోతున్నాం."

"ఎందుకండీ—డబ్బు దండగ?"

నిరుత్సాహ పరచింది.

"నో, నో ప్రస్తుతానికి దండగ—ముందు ముందు నిత్య పండుగ!"

"సరిగా చెప్పండి! అర్థం కాలేదు."

"మన ఎలుగుబంటి ఏడుకొండలు లేడూ? వాడే తిరుపతయ్య! మొన్న మనింటికి వచ్చాడు కదూ నల్లగా, పొట్టిగా ఒంటినిండా రోమాలూవాడూనూ— ముసలాడు."

"ఓహో! అతనా? బావుంది పేరు." ముసి ముసిగా నవ్వుకొంది ఆమె.

"అవును వాడే. ఇంతకాలమూ నా పాత సీటులో పనిచేస్తున్నాడు! కానీ ఏం లాభం? కానీ సంపాదించుకోలేక పోయాడు! నీతి నిజాయితీ అంటాడు దౌర్భాగ్యుడు! ఆ నీతీ నిజాయితీలే రేపు తనకి, రిటైర్ అయాక తిండి తిప్పలు పెడతాయ్ అనుకుంటున్నాడు అతను!"

"అలాగ! చలా మంచివాడన్న మాట!" అన్న భార్య మాటలకి విస్తుపోయాడు ముకుందరావు.

"ఈ రోజుల్లో మంచితనం ఎవడి క్కావాలి? అందరికీ కావలసింది డబ్బు! వాడు వచ్చే నెలలో రిటైరవుతున్నాడు. ఆ సీటును మళ్ళీ నేను కొట్టేస్తాను. కొట్టేశానా మన బతుకు బంగారం అనుకో. నీ ఒంటికి బంగారం తొడుగు చేయిస్తా!"

భర్త మాటలకి షాక్ తిన్నదామె.

"వద్దండీ! అలా ఏమాత్రం వద్దు!"

వారించింది విలవిల్లాడుతూ.

ఆశ్చర్యంగా చూశాడు ముకుందరావు—ఆ చెప్పసాగింది తన ధోరణిలో.

"ఇదివరకు ఆ సీటులో ఉండి బోల్డు సం దించారు! అంతా అబ్బాయి జబ్బుకే ఖర్చయిం నా ఒంటిమీద బంగారం కూడా ఖర్చు చేశ ఆఖరికి అబ్బాయి దక్కలేదు! ఆ పాపపు సంపా మన కొద్దండీ! ఆ ఇచ్చే వారు ఎంత ఇబ్బంది ఇస్తారో! ఎంతగా శపిస్తారో! ఆ శాపనార్థా మనకి తగిలాయ్ ఇదివరలో. పదేళ్ళు పెరిగిన బా మాకేశావిండాయ్."

కన్నీళ్ళు పెట్టుకుంది ఆ మాతృమూర్తి.

చల్లబడిపోయాడు ముకుందరావు. ఆలోచనలో పడ్డాడు. అవును, భార్య చెప్పేంది నిజమే! తాను సంపాదించినదే కాకుండా మరి కొంత ఖర్చు అవుతుంది. అయినా అబ్బాయి దక్కలేదు.

"ఏ నాడో వాడికి ఋణపడి ఉన్నాం! ఋణం తీర్చుకున్నాం! అర్థాయుష్మంతుణ్ణి ప్రసాదించాడు భగవంతుడు!"

భార్యను ఓదార్చబోయాడు.

"వద్దండీ! ఆ అన్యాయపు ఆర్జన వద్దండీ!" అంది కన్నీరు తుడుచుకుంటూ.

ముకుందరావు మారు మాట్లాడలేకపోయాడు.

"ఎదురింటి శామ్యూల్ గార్ని చూడండి! ఆయన హోదాకి బోల్డు సంపాదించ వచ్చు! కానీ పైసైనా పుచ్చుకోరు! నిప్పులాంటి మనిషి. వాళ్ళ పెద్దబ్బాయికి పెద్ద ఉద్యోగం వచ్చింది! పిల్లలు ముత్యాల్లా ఉంటారు. ఏ నాడూ జబ్బు రుచి ఎరుగరు! అక్రమార్జన మన కొద్దండీ!" ఆవేశపడిం దామె.

"సరే! ఇక ముందు అలా చేయను."

"సరే అంటే గానే కాదు! చేతిలో చేయి వేయండి!" చేయి చాపిం దామె.

చేతిలో చెయ్యి వేశాడు ముకుందరావు.

ఆమె మనసు పూరట చెందింది.

"మరి ప్రెజంటేషన్ ఏదీ ఈయనవసరం లేదంటావా?" అడిగాడు.

"అధికారి కాబట్టి వారిపై ఉన్న గౌరవభావంతో మన శక్తికొలదీ ఏమైనా ఈయండి!"

"మరి ఆయన మనకు చేసిన ఉపకారం మాట?"

"ఉపకారమా?"

"అవును, మరలా మన వూరికి ట్రాన్స్‌ఫర్ ఇచ్చారు కదా. నాలు గైదు వందలు లంచం ఇచ్చైనా ఈ సిటీకి తిరిగి బదిలీ చేయించుకోవాలనుకున్నాం. జ్ఞాపకం ఉందా? కానీ లంచం పుచ్చుకోకుండా ట్రాన్స్‌ఫర్ ఇచ్చారు. అది అలా ఉండనీ, మా ఆఫీస్‌లో క్లాస్‌ఫోర్ పోస్టు ఖాళీ ఉంది. మా తమ్ముడికి వేయించాలనుకుంటున్నాను."

"అయితే కాకా బడతా రన్నమాట. జాగ్రత్తండోయ్. కాకరకాయలు తినిపించగలరు."

కిలకిలా నవ్విం దామె.

• • •

ఆఫీసరుగా రబ్బాయి గారి ఉపనయనం చాలా ఘనంగానూ వైభవంగానూ జరిగింది. సబ్‌డివిజన్ల నుండి వచ్చిన వారూ, కాంట్రాక్టర్లూ అంతా యథాశక్తి చదివింపులు సమర్పించుకున్నారు. ఆఫీస్ స్టాఫ్ అంతా కలిసి నాలుగు వందలు పెట్టి ఒక గాడ్రెజ్ బీరువాను చదివించారు.

ఆ తరవాత ఆ ఆఫీస్ స్టాఫ్ ఎవరి మట్టుకు వారు వేరే తెచ్చుకున్న కానుకలను ఒక్కొక్కరు తీసి చదివించ సాగారు.

సిటీ బస్‌కి పావలా డబ్బులుకూడా లేవని ఏడ్చిన అవధానీ, సైకిలు పంచరు పడితే చిల్లర డబ్బులుకూడా లేక ఆఫీసుకు నడిచి వచ్చానన్న ఎస్టాబ్లిష్‌మెంటు వెంకట్రావూ 'కానుకలు ఎలా చదివించా రబ్బా' అంటూ ఆశ్చర్యపోయాడు డిస్పాచర్ దివాకరం.

• • •

మరో మూడు రోజులు గడిచాయ్. అప్పుడే వచ్చిన డాక్‌ను తీసుకుని ఆఫీసరుగారి ఛాంబర్‌లోకి వెళ్ళిన మానేజరు రామనాథంగారు అర గంట అయ్యాక తిరిగి వచ్చి తన సీటులో కూలబడ్డారు విచార వదనంతో. ఆయన వైఖరికి అంతా ఆశ్చర్యపోయారు. కొంతమంది తమ తమ సీట్లలోంచి లేచి ఆయన్ను చుట్టు ముట్టారు, ఆయనకు వచ్చిన ఇబ్బంది లేక ఆపద ఏమిటో తెలుసుకుని విచారించడానికీ అవసరమైతే పరామర్శించడానికీనూ.

"ఏమిటి సార్ అలా ఉన్నారు?"

"అడిగాడు ఒకడు."

"ఆఫీసరుగారు చికాగ్గా ఉన్నారా? చివాట్లు పెట్టారా?" అని అడగకలేక అడిగాడు మరొకడు.

"ఆఫీసరుగార్కి ప్రమోషన్ మీద అస్సాం ట్రాన్స్‌ఫర్ అయింది."

చెప్పడానికి నోరు రాకపోయినా చెప్పారు రామనాథంగారు.

"ట్రాన్స్‌ఫరా? అస్సామే?"

ఏక కంఠంతో ఘోషించారు కాకారావులు.

ఫైలుకు అర్జీ గుచ్చబోయి వేలుకు గుచ్చుకున్న సుధాకరానికి అర లీటరు రక్తం బొటబొటా కారింది.

అప్పుడే ఓపెన్ చేస్తూన్న పార్కర్ పెన్ (పార్టీ ప్రజెంటు చేసింగి) ముకుందరావు చేయి జారి కింద పడింది. పాళీ విరిగి పోయింది.

అవధాని పొడుం డబ్బీ చేయి జారి కింద పడి పొడుం అంతా నేల పాలయింది.

చటాల్న లేవబోయి టేబిలుకు గుద్దుకుని మోకాలు పట్టుకున్నాడు పోమరాజు.

రామనాథంగారి కళ్ళ జోడు పట్టు తప్పి టేబిలు మీద పడింది. కానీ అద్దాలు పగల్లేదు.

తన డిస్పాచింగ్ రూమ్‌లో అంతా గమనిస్తూన్న డిస్పాచర్ దివాకరం ఈల వేసుకుంటూ హాల్లోకి ప్రవేశించాడు. అందరి స్థితినీ గమనించి జాలి పడ్డాడు.

"ఆఫీసరుగార్కి ప్రమోషన్ వస్తే వీళ్ళ కేవిటి కష్టం (నష్టం) వచ్చింది చెప్మా" అనుకున్నాడు

మానేజర్‌గార్ని సమీపించి 'వెరీ గుడ్ న్యూస్ సార్'' అన్నాడు. గట్టిగా గరిరంచినట్లుగా

ఉలిక్కి పడ్డారు మానేజరుగారు. కానీ ఉలుకూ పలుకూ లేదు. ఎవరి నుండీ రెస్పాన్సు లేదు. కొట్టి వదేసిన పాముల్లా పడి ఉన్నారు.

"ఆఫీసరుగార్కి ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా ఇవ్వా చేయాలి సార్." అన్నాడు.

అతని మాటలు అందరికీ వినిపించాయ్. కాని ఎవరూ పెదవి విప్పలేదు. హాలంతా నిశ్శబ్దంగా ఉంది. ◆

---

మనుష్యుల్ని ప్రశంసించడం కన్నా పొగడడమే సులభం చాలామందికి కావలసింది కూడా పొగడ్తలే.

—రిచర్

మనిషి తన కంటే ఉన్నతుడు కాని వ్యక్తితో ఎన్నటికీ స్నేహం చేయకూడదు.

—కన్ ఫ్యూషియస్

దీర్ఘ వ్యాధులకు ఉత్తమసిద్ధ వైద్యం!



నరముల బలహీనత
ధాతుపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్ట్ ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి

డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్ సమీపన, తెనాలి.

బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు—17

చదవండి! చదివించండి!!

బాలభారతి

ఎక్కువ పేజీలు, అనుబంధ నవల
కలిగిన పిల్లల మాస పత్రిక వెల రూ 1·25
సంపాదకుడు: వి.వి.నరసింహారావు
సహకార సంపాదకుడు: శశిభూషణ్
ఏజన్సీ వివరాలకు:
బాలభారతి
పో.బా.నెం 2645. మద్రాసు-600024

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఉచితం ఉచితం !!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

BHARAT AYURVEDASHRAM,
P O Katri Sarai (Gava)